# ఆదిలాబాద్-మంచిర్యాల



# సూర్య

www.suryaaa.com

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

గురువారం 16 జనవరి 2025 , పేజీలు 04


## అర్హులైన ప్రతి ఒక్కరికి

# పరిహారం అందజేత



**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల ,సూర్య మేజర్ న్యూస్ :** జాతీయ రహదారుల నిర్మాణంలో భాగంగా మంచిర్యాల-వరంగల్-ఖమ్మం-విజయవాడ జాతీయ రహదారి 163జి నిర్మాణంలో భూములు కోల్పోయిన అర్హులైన ప్రతి ఒక్కరికి పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని రాజస్వ మండల అధికారి కార్యాలయంలో జాతీయ రహదారి విస్తరణలో బాధితుల కోల్పోయిన వివరాలను మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారి 163జి 384 కిలోమీటర్ల మేర ఉంటుందని, రహదారి నిర్మాణంలో భూములు కోల్పోయిన వారి జాబితా ప్రకారం బాధితులకు నష్టపరిహారం చెల్లించడం జరిగిందని, ఆర్బిట్రేషన్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మొదటి జాబితాలో పరిహారం అందని అర్హత గల వారు సంబంధిత పత్రాలు, బ్యాంక్ పాస్ పుస్తకాలతో సంప్రదించినట్లయితే రికార్డులు పరిశీలించి సరిగ్గా ఉన్నట్లు నిర్ధారణ జరిగితే సంబంధిత లబ్ధిదారుల నుండి అక్విటెన్సీ తీసుకొని పరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని, నిర్దేశిత ధరల ప్రకారం పరిహారం చెల్లించడం జరుగుతుందని, నష్టపోయిన వారు ఆలస్యం చేయకుండా త్వరగా దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హత కలిగిన

# ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**బెల్లంపల్లి,సూర్య మేజర్ న్యూస్:** ప్రభుత్వం అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందించే దిశగా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియలో అందిన దరఖాస్తుల సంబంధిత దరఖాస్తుదారుల వివరాల నమోదులో రైతు భరోసా, రేషన్ కార్డు ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో భాగంగా తాండూరు మండలంలో గల మండల ప్రజా పరిషత్ కార్యాలయం, బెల్లంపల్లి మండలం బూదకలాన్ గ్రామం, బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులలో పర్యటించి బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి కార్యాలయం, బెల్లంపల్లి మండల తహసిల్దార్ కార్యాలయాలను సందర్శించి బెల్లంపల్లి రాజస్వ మండల అధికారితో కలిసి అధికారులతో ఆర్.డి.ఓ. కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ఇతర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన జరిపి అర్హులైన లబ్ధిదారుల జాబితాను రూపొందించాలని, ప్రజా సంక్షేమ పథకాల అమలు ద్వారా జిల్లాలోని అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి పథకాల ఫలాలు అందేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వం ఈనెల 26వ తేదీన గణతంత్ర దినోత్సవం సందర్భంగా అమలు చేస్తున్న పథకాలలో అర్హులైన లబ్ధిదారుల జాబితాను రూపొందించడంలో అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. దరఖాస్తుదారులలో అర్హులైన వారిని ఎంపిక చేసేందుకు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి జాబితాను రూపొందించాలని తెలిపారు. అర్హుల జాబితాను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అందించాలని తెలిపారు. ( మిగితా...2లో )

## రైతు భరోసా కొరకు

# భూమి సర్వే

**సోన్, జనవరి 15 సూర్య మేజర్ న్యూస్:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో రైతు భరోసా కొరకు సోన్ మండల కేంద్రంలో భూములను సర్వే చేశారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు భరోసాకు సాగు చేసే భూములు మాత్రమే వర్తిస్తాయని, కొండలు, గుట్టలుగా గల భూములు, లేఔట్ చేసినటువంటి భూములు, ఇండ్లకి సంబంధించిన భూములకు రైతు భరోసా వర్తించదని, అట్టి సర్వే నంబర్లు ఉన్నటువంటి భూములను సర్వే చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ ఏడీ రాథోడ్ సుదర్శన్, తాసిల్దారు మల్లేష్, ఆర్ఐలు రఫిక్, ఆల్ మున్నీ , ఏవో వినోద్ కుమార్, మండల సర్వేయర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి

# అర్హులైన లబ్ధిదారుల జాబితాను రూపొందించాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**



**ఆసిఫాబాద్ ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్** రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు ఇతర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన జరిపి గ్రామ సభల ద్వారా అర్హులైన లబ్ధిదారుల జాబితాను రూపొందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, ఎం. డేవిడ్ లతో కలిసి మండల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, జిల్లా అధికారులతో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పథకాల అమలు ద్వారా జిల్లాలోని అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి పథకాల ఫలాలు అందేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. ( మిగితా...2లో )

## గ్రామ,వార్డు సభల నిర్వహణకు

# పక్కాగా ఏర్పాట్లు

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా,ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు సంబంధించి ఈనెల 22వ తేదీ వరకు అర్హుల గుర్తింపు ప్రక్రియను పూర్తిచేసి, పంచాయతీలలో గ్రామ సభలను, పట్టణాలలో వార్డు సభలను పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 26 నుండి పై పథకాలను అమలు చేయాలని ప్రభుత్వం సంకల్పించిన నేపథ్యంలో, చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత శాఖల అధికారులతో మంగళవారం కలెక్టర్ జూమ్ మీటింగ్ ద్వారా దిశానిర్దేశం చేశారు. రైతు భరోసా పథకం కింద ప్రభుత్వం పట్టా పాస్ పుస్తకాలు కలిగిన రైతులకు ఖరీఫ్, రబీ సీజన్లను కలుపుకొని ప్రతి యేటా ఎకరానికి రూ. 12,000 చొప్పున నేరుగా వారి ఖాతాలలో నగదు జమ చేయనుందని తెలిపారు. భూభారతి(ధరణి) పోర్టల్ లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూమి విస్తీర్ణం ఆధారంగా రైతు భరోసా పథకం కింద అర్హులైన వారిని గుర్తించాలని సూచించారు. సాగు భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు సాలీనా 12 వేల రూపాయలు అందించేందుకు ఉద్దేశించిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి సంబంధించి ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో అర్హత కలిగిన కుటుంబాలను గుర్తించాలన్నారు. పథకాలను సమర్థంగా అమలు చేసేందుకు ఇప్పటికే లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. ఈనెల 22వ తేదీ వరకు అర్హుల గుర్తింపు ప్రక్రియను పూర్తిచేసి, గ్రామ సభలు నిర్వహించాలని సూచించారు. గ్రామీణ స్థాయిలో అర్హులకు పథకాలు అందేందుకై తహసీల్దార్లు, ఎంపీడీవోలు,వ్యవసాయ, పౌరసరఫరాల అధికారులు, ఎపిఎంలు, అధికారులచే సమన్వయ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందేలా లబ్ధిదారుల ఎంపిక అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో అర్హత కలిగిన కుటుంబాలను గుర్తించాలన్నారు. కొత్త ఆహార భద్రత (రేషన్) కార్డులు జారీకై క్షేత్రస్థాయి పరిశీలన జరపాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి తలసరి ఆదాయం,భూమి కలిగి ఉన్న కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులను అందించడమే కాకుండా,పాత కార్డులలో మార్పులు చేర్పులను సైతం చేపట్టాల్సి ఉంటుందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి కూడా ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా వ్యవహరించాలని, అర్హులైన వారికి లబ్ధి చేకూరేలా చొరవ చూపాలన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో సందేహాలు ఉన్నట్లయితే మండల స్థాయిలో తాహసిల్దారులను, కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్లను సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు. ఈ జూమ్ కాన్ఫరెన్స్ లో అదన కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్,కిషోర్ కుమార్‌లు, నిర్మల్ బైంసా ఆర్డీవోలు రత్నకళ్యాని,కోమల్ రెడ్డిలు,అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

సూర్య
నేటి దినపత్రిక
గురువారం 16 జనవరి 2025

## ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి

# అర్హులైన లబ్ధిదారుల జాబితాను రూపొందించాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**మొదటి పేజీ తరువాయి....**

ప్రభుత్వం ఈనెల 26వ తేదీన గణతంత్ర దినోత్సవం సందర్భంగా అమలు చేస్తున్న పథకాలలో అర్హులైన లబ్ధిదారుల జాబితాను రూపొందించడంలో అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల కొరకు వచ్చిన దరఖాస్తుల సంబంధిత దరఖాస్తుదారులలో అర్హులైన వారిని ఎంపిక చేసేందుకు ఈనెల 16వ తేదీ నుండి 19వ తేదీ వరకు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి జాబితాను రూపొందించాలని తెలిపారు. ఈ నెల 21, 22 తేదీలలో గ్రామసభలో జాబితా ఆమోదం ద్వారా అర్హుల జాబితాను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అందించాలని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద అర్హులైన కుటుంబానికి సంవత్సరానికి 12 వేల రూపాయలు, మొదటి విడతగా 6 వేల రూపాయలు అందించడం జరుగుతుందని, భూమిలేని నిరుపేదలు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కనీసం 20 రోజులపాటు పని దినాలు ఉన్న వారి వివరాలతో అర్హుల జాబితా రూపొందించాలని, ఉపాధి హామీ కూలీల ఆధార్ కార్డును అనుసంధానం చేయడం జరిగిందని తెలిపారు. రైతు భరోసా పథకానికి అర్హులైన వారి జాబితా తయారు చేయాలని, ఎట్టి పరిస్థితులలో సాగుకు యోగ్యం కానీ భూములు, గుట్టలు, నివాసాలు కలిగిన ఇతర భూములు, వెంచర్లు, భూ సేకరణ క్రింద తీసుకున్న సింగరేణి, సాగునీటి ప్రాజెక్టులు, చెరువులు, కాలువలు, రైల్వే లైన్, రహదారుల కొరకు తీసుకున్న భూముల వివరాలు జాబితాలో తీసుకోకూడదని తెలిపారు. సాగుకు యోగ్యంగా ఉండే భూముల వివరాలతో జాబితా తయారు చేయాలని, వ్యవసాయ అధికారులు రూపొందించిన జాబితాను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని తెలిపారు. రేషన్ కార్డుల కొరకు వచ్చిన దరఖాస్తుదారుల పూర్తి వివరాలను నమోదు చేయాలని, గ్రామీణ ప్రాంతాలలో ఉన్నవారి వార్షిక ఆదాయం 1 లక్ష 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల వారికి 2 లక్షల రూపాయలకు మించి ఉండకూడదని తెలిపారు. రేషన్ కార్డుల కొరకు పేర్ల తొలగింపులు, చేర్పులు, నూతన కార్డుల కొరకు అర్హత గల వారి జాబితాను రూపొందించాలని, వారి ఆదాయ వివరాలు నమోదు చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియ జిల్లాలో 97 శాతం పూర్తి అయిందని, మిగతా వారి వివరాలు నమోదు చేయాలని తెలిపారు. అర్హులైన వారి జాబితా పై మరొక్కసారి క్షేత్రస్థాయిలో వెళ్లి పరిశీలన జరపాలని, వార్డు సభలు, గ్రామ సభల ద్వారా అర్హులైన వారి జాబితా రూపొందించి మండల పరిషత్ అభివృద్ధి అధికారుల లాగిన్ ద్వారా కలెక్టర్ లాగిన్ కు పంపించాలని తెలిపారు. ఇన్చార్జ్ మంత్రికి జాబితాను పంపించి అవసరమైన మంజూరు అనుమతులు తీసుకోవడం ద్వారా గణతంత్ర దినోత్సవం రోజున అర్హులైన లబ్ధిదారులకు పథకాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం-జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, రైతు భరోసా పథకం-జిల్లా వ్యవసాయ అధికారి, ఇందిరమ్మ ఇండ్లు-హౌసింగ్ డి.ఈ.ఈ., రేషన్ కార్డులు- జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి, నోడల్ అధికారులుగా వ్యవహరిస్తారని తెలిపారు. క్షేత్రస్థాయిలో పరిశీలనకు పంచాయతీ కార్యదర్శులు, మండల వ్యవసాయ విస్తరణాధికారులు, ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులు, రెవెన్యూ సిబ్బందితో కూడిన బృందాలు పరిశీలన ప్రక్రియ నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మొదటి పేజీ తరువాయి....**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కనీస పని దినాలు ఉన్న వారి వివరాలతో అర్హుల జాబితా రూపొందించాలని, ఉపాధి హామీ కూలీల ఆధార్ కార్డును అనుసంధానం చేయడం జరిగిందని తెలిపారు. రైతు భరోసా పథకానికి అర్హులైన వారి జాబితా తయారు



చేయాలని, వ్యవసాయ అధికారులు రూపొందించిన జాబితాను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని తెలిపారు. రేషన్ కార్డుల కొరకు వచ్చిన దరఖాస్తుదారుల పూర్తి వివరాలను నమోదు చేయాలని, గ్రామీణ ప్రాంతాలలో ఉన్న వారి వార్షిక ఆదాయం 1 లక్ష 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల వారికి 2 లక్షల రూపాయలకు మించి ఉండకూడదని, ఏడున్నర ఎకరాల మెట్ట / మూడున్నర ఎకరాల తరి భూమి లోపు ఉన్నవారు అర్హులని తెలిపారు. రేషన్ కార్డుల కొరకు పేర్ల తొలగింపులు, చేర్పులు, నూతన కార్డుల కొరకు అర్హత గల వారి జాబితాను రూపొందించాలని, వారి ఆదాయ వివరాలు నమోదు చేయాలని తెలిపారు. సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు పథకాల వారీగా అధికారులను నియమించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులో రేషన్ కార్డు కొరకు 1 వేయి 301 దరఖాస్తులు అందాయని, ప్రభుత్వ నిబధనల ప్రకారం అర్హుల జాబితాను రూపొందించాలని తెలిపారు. రేషన్ కార్డుల జారీలో పంచాయితీ కార్యదర్శులు, రేషన్ డీలర్లు సమన్వయంతో పనిచేసి అర్హులకు లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో పరిశీలనకు పంచాయతీ కార్యదర్శులు, మండల వ్యవసాయ విస్తరణాధికారులు, ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులు, రెవెన్యూ సిబ్బందితో కూడిన బృందాలు పరిశీలన ప్రక్రియ నిర్వహిస్తారని, జిల్లాలో అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ పథకాల ఫలాలు అందేలా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి తహసిల్దార్ జ్యోత్స్న, తాండూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, ఉప తహసిల్దార్ ప్రసాద్, బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రావు, మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చోడను మోడల్‌గా తీర్చిదిద్దుతాం బోథ్ ఎమ్మెల్యే

### - అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేసిన బోథ్ ఎమ్మెల్యే

**ఇచ్చొడ, జనవరి 15, సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలో గల మదర్స దారులుమ్‌లో ప్రహరీ గోడ



నిర్మాణానికి రూ. 10 లక్షలతో , ఇస్లాం పుర కాలనిలో రూ. 15 లక్షలతో గ్రావెల్ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేసి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే అనిల్ జాధవ్. ముందుగా మదర్సా పిల్లలతో అనిల్ జాధవ్ ముచ్చటించారు. ఈ సందర్భంగా మదర్సాకు విచ్చేసిన ఎమ్మెల్యేను కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ ఇచ్చొడ పట్టణాన్ని మోడల్‌గా తీర్చిదిద్దుతామని కాలనిలో ముందుగా గ్రావెల్ రోడ్లు వేసి రానున్న రోజుల్లో సీసీ రోడ్లతో పాటు డ్రైన్లు నిర్మిస్తామని అన్నారు. మదర్సాకు ఎలాంటి అవసరం ఉన్న కమిటీ సభ్యులు సంప్రదించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉద్యోగాలు సాధించిన వారికి ఘనంగా సన్మానం

**జన్నారం, జనవరి 15, సూర్య మేజర్ న్యూస్ :**

వివిధ శాఖలలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన జన్నారం మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన పలువురిని బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఇటీవల వెలువడిన ప్రభుత్వ ఫలితాలలో డీఎస్సీ నోటిఫికేషన్ లో ఇప్ప సతీష్, గూడ మహేశ్వరి అదేవిధంగా ఎస్ఎస్సి జిడి నోటిఫికేషన్ లో శ్రీరాముల హరీష్, ఆర్మీ జీడీలో ఇప్ప శరత్, గ్రూప్ డి నోటిఫికేషన్ లో గూడ చంద్ర శేఖర్, అలాగే త్రిబుల్ ఐటీలో వోజ్జల ఓం సాయి లను గ్రామానికి చెందిన యువకులు ఘనంగా సన్మానించారు. మునుముందు రోజుల్లో ఎదగాలని మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని యువకులు ఆకాంక్షించారు.

## కామన్ పల్లి పద్మశాలి సంఘం అధ్యక్షులుగా మల్లేష్

**జన్నారం, జనవరి 15, సూర్య మేజర్ న్యూస్ :**

దేవుని గూడా, కామన్ పల్లి గ్రామాల పద్మశాలి సంఘం అధ్యక్షులుగా సాట్ల మల్లేష్ ను సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా




ఎన్నుకున్నారు. అదేవిధంగా ఉపాధ్యక్షులుగా సిరిపురం రామన్న, ప్రధాన కార్యదర్శులుగా సాట్ల తిరుపతి, కార్యదర్శిగా సంబర మల్లేష్, కోశాధికారిగా రుద్దుల సత్తయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సభ్యులు నూతన కార్యవర్గాన్ని అభినందించారు.

## ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబాలకు పరామర్శించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**గుడిహత్నూర్: జనవరి 15 మేజర్ సూర్య న్యూస్:**

మండలంలోని మచ్చాపూర్ గ్రామానికి,నేరడిగొండ తాండ గ్రామానికి చెందిన రాథోడ్ సదాశివ్,ఆడే గజానంద్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయాన్ని తెలుసుకుని భోథ్ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆ గ్రామాల్లో వెళ్లి బాధిత కుటుంబాలను పరామర్శించారు. మృతి చెందిన వారి చిత్రపటాలను పూలమాలతో నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీ ఎస్,చైర్మన్ సంజీవ్ ముండే , బిఆర్ఎస్ నాయకులు తిరుమల గౌడ్ ప్రతాప్,సాగీర్ ఖాన్, రమేష్ రాథోడ్ సుభాష్,భీంరావ్,రవీందర్ నాయక్,ఆవుల రమేష్ ఇమ్రాన్ ఖాన్,దోమకొండ సుధాకర్ జమీర్ సదానంద్,పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



### వ్యవసాయ మార్కెట్ కమిటీ

# అభివృద్ధికి కృషి చేద్దాం

### - వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖడే ఉత్తం

**ఇంద్రవెల్లి,జనవరి 15 ,సూర్య మేజర్ న్యూస్:**

ఇంద్రవెల్లి మార్కెట్ యార్డ్ అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని నూతనంగా నియమితులైన మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖాడే ఉత్తం పేర్కొన్నారు. బుదవారం మండలంలోని స్థానిక మార్కెట్ కార్యాలయంలో నూతన చైర్మన్ తో పాటు డైరెక్టర్లను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారికి శాలువాతో సత్కరించి, అభినందనలు తెలిపారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి ప్రతి ఒక్క డైరెక్టర్ కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు ఎండి.జహీర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మెస్రం నాగ్ నాథ్ , ఎండి మసూద్, పవర్ దుధ్ రం , కొమరయ్య, జితేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



# నిధుల మంజూరుకై ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేత

### - స్పందించిన ఎమ్మెల్యే త్వరలోనే నిధులు మంజూరు చేస్తానని హామీ

**లక్షెట్టిపేట,జనవరి16,సూర్య మేజర్ న్యూస్**



పట్టణంలో అసంపూర్తిగా మిగిలిన డా.బీ ఆర్ అంబేద్కర్ విజ్ఞాన భవన్ నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరుతూ మంగళవారం రాత్రి ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుకు అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు ముల్కల రాందాస్, ప్రధాన కార్యదర్శి భైరం రవి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వం నుంచి అంబేద్కర్ భవన్ కు ఎలాంటి నిధులు అందలేదని, సభ్యులు సహకారంతో కొంత వరకు నిర్మాణం పూర్తి చేసుకుని అలాగే వదిలేయడం జరిగిందన్నారు. మండల కేంద్రంలో నిర్మిస్తున్న భవనానికి తగిన ప్రోత్సాహం, ఆర్థిక సహకారం లేకపోవడంతో ఏళ్ల తరబడి అలాగే ఉండిపోతుందన్నారు. దళిత, బహుజనుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మండలంలో సంఘం కార్యక్రమాలకు అందుబాటులోకి తీసుకురావాలంటే రూ. 15 లక్షల నిధులు అవసరమవుతాయని వినతి పత్రంలో పేర్కొన్నారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు వెంటనే చర్యలు చేపట్టనున్నట్లు సంఘం సభ్యులకు తెలిపారు. అంబేద్కర్ విజ్ఞాన భవన్ నిర్మాణానికి తమ పూర్తి సహకారం ఉంటుందన్నారు. అంతేకాకుండా ఇంకా ఎలాంటి సహాయానికైనా ఎల్లప్పుడూ తమను సంప్రదించవచ్చని తెలిపారు. ఎమ్మెల్యే ను కలిసిన వారిలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకులు శనిగారపు లింగన్న, మాజీ మండలాధ్యక్షుడు నర్సయ్య,నాయకులు అడ్లూరి దేవేందర్,మినుముల జనార్దన్,గరిసే రవీందర్, గోడిశెల రవీందర్,పెండెం సత్తన్న,రాజు, వేముల ప్రేమ్‌సాగర్, బన్న శ్రీనివాస్,సమ్మయ్య,బోనగిరి కుమార్ తదితరులు ఉన్నారు.

## ముగిసిన మాటేగాం ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్

**భైంసా రూరల్,జనవరి 15,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలం మాటేగాం గ్రామంలో సంక్రాంతి పండుగను



పురస్కరించుకొని నిర్వహించిన "మాటేగాం ప్రీమియర్ లీగ్" క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ఘనంగా ముగిశాయి. ఈ పోటీలలో గ్రామానికి చెందిన యువకులు,పెద్దలు ఉత్సాహంగా క్రికెట్ ఆడుతూ పండగ వాతావరణాన్ని ఆస్వాదించారు. అంతేకాకుండా పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఆటగాళ్లకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుతో మరింత ప్రోత్సహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ క్రీడలతో శారీరక దారుఢ్యం మెరుగవుతుందని తెలిపారు.

## మోకు దెబ్బ ఆధ్వర్యంలో నూతన ఎస్సైకి సన్మానం

**తిర్యాణి, జనవరి 15 సూర్య మేజర్ న్యూస్**

తిర్యాణి మండల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎంబడి శ్రీకాంత్ ను బుధవారం రోజున మండల మోకు దెబ్బ గౌడ సంఘం సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రజల రక్షణ కోసమే పోలీసులు ఉన్నారని ప్రజలకు ఏ అవసరం వచ్చినా తమని నేరుగా వచ్చి సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మోకు దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాళ్ల శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర ప్రచార



కార్యదర్శి మార్క శంకర్ గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మ గోని శంకర్ గౌడ్, మండల అధ్యక్షులు జుంగోని అశోక్ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు పెరుమండ్ల లచ్చ గౌడ్, నాయకులు తాళ్ల కొమురయ్య గౌడ్, పెరుమండ్ల వెంకటేశం గౌడ్ బాలేష్ గౌడ్ తీగల నరస గౌడ్ గుర్రపు బాప గౌడ్, గున్నాల సత్య గౌడ్, మంతెన మల్ల గౌడ్, గున్నాల నారాయణ గౌడ్, రంగు అరుణ్ గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, గౌడ యూత్ సభ్యులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలకు అర్హుల ఎంపికపై అవగాహన

**వాంకిడి జనవరి 15,సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ పథకాలకు అర్హుల ఎంపిక ప్రక్రియపై బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది. ఏఈవోలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేకాధికారి రాథోడ్ బిక్కు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు భరోస, ఇందిరమ్మ ఆత్మీయ భరోన, ఇందిరమ్మ ఇల్లు. రేషన్ కార్డుల మంజురుకు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయాలని అన్నారు. దరఖాస్తులను ఎలాంటి



తప్పిదాలు జరగకుండా పరిశీలించి అర్హులైన వారిని ఎంపిక చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రియాజ్ అలీ, ఎంపిడివో ప్రవీణ్ కుమార్, ఎంపివో జావిద్, ఏపివో శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**నేరడిగొండ నవంబర్ 6: సూర్య మేజర్ న్యూస్.**

చుట్టు ఉన్న పరిసరాల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచి సీజనల్ వ్యాధి బారిన పడకుండా ఉండేందుకు ప్రతిఒక్కరు అప్రమత్తంగా




ఉండాలని హెచ్ఈఓ పవార్ రవీందర్ అన్నారు. బుధవారం రోజున మండలంలోని గుత్పలా గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పవార్ రవీందర్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు ప్రభుత్వ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సికిల్ సెల్ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తులు అధిక ద్రవం తీసుకోవాలని,కొన్ని నొప్పి మందులతో సంక్రమణ నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆస్పత్రిలోనే నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరువుతుందని అందుచేత హెల్త్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం లు హెచ్ ఇ ఓ పవర్ రవీందర్, సూపర్వైజర్స్ సంతోష్, ఆశావర్కర్ . తదితరులు పాల్గొన్నారు.

### గౌడ సంఘం ఆధ్వర్యంలో

## మార్కెట్ కమిటీ డైరెక్టర్లకు సన్మానం

**జన్నారం, జనవరి 15, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా నియామకమైన కవ్వాల్ గ్రామానికి చెందిన గౌడ కులస్తులు గర్వంధుల సత్య గౌడ్ తో పాటు ఇదే గ్రామానికి చెందిన మరో డైరెక్టర్ బోడ తిరుపతిని బుధవారం కవ్వాల్ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కవ్వాల్ పంచాయతీ నుంచి ఇద్దరు డైరెక్టర్లుగా నియామకం కావడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో కవ్వాల్ గౌడ సంఘం అధ్యక్షులు కాసారపు పోష గౌడ్, వైస్ ప్రెసిడెంట్ మెరుగు బాల గౌడ్, జన్నారం మండలం గౌడ సంఘ అధ్యక్షులు భాస్కర్ గౌడ్, పొనకల్ గౌడ సంఘం ప్రెసిడెంట్ పోడేటి సతీష్ గౌడ్, జిల్లా గౌడ సంఘ నాయకులు బాలసాని శ్రీనివాస్ గౌడ్, అమరగొండ సతీష్ గౌడ్, గాజుల లింగాగౌడ్, పోడేటి మల్లేష్ గౌడ్, ఓల్లాల నరస గౌడ్, రాస మల్ల ప్రశాంత్ గౌడ్, రాకేష్ గౌడ్, ముజ్జు తదితరులు ఉన్నారు.



## దేశ రక్షణలో జవాన్‌ల సేవలు మరువలేనివి

**బెల్లంపల్లి, జనవరి 15, సూర్య మేజర్ న్యూస్:**

దేశ రక్షణలో జవాన్‌ల సేవలు మరువలేనివని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 107 ఏ కార్పొరేట్ వైస్ చైర్మన్ గోల్డెన్ స్టార్ సంతోష్ కుమార్ అన్నారు. బుధవారం ఆర్మీ దినోత్సవం సందర్భంగా శ్రీనగర్ (జమ్ము కాశ్మీర్) లో విధులు నిర్వహిస్తున్న తాండూరు మండల కేంద్రము సుభద్ర నగర్ కి చెందిన ఆర్మీ జవాన్ పుప్పాల లక్ష్మన్ ను మాదారం టౌన్ షిప్ కు చెందిన ఆర్మీ జవాన్ గోనె రాజేంద్రప్రసాద్ త్రిపుర నూట నలభై బెటాలయంలో విధులు నిర్వహిస్తున్న సమయంలో ఫిబ్రవరి 8 2011లో మృతి చెందారు. వారి తల్లి గోనె రాజమ్మను శాలువాతో సత్కరించి స్వీట్స్ అందజేశారు ఈ సందర్భంగా వాసవి క్లబ్ తాండూర్ అధ్యక్షుడు మైలారపు మధుసూదన్ మాట్లాడుతూ దేశ రక్షణ కోసం ఆర్మీ జవాన్‌లు ప్రాణాలను ఫణంగా పెట్టి బాధ్యతలు నిర్వహిస్తున్నారన్నారు కుటుంబానికి దూరంగా ఉండి చలి ఎండలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వహిస్తున్నారని ఆర్మీ సేవలు కొనియాడారు. 145 కోట్ల ప్రజల ప్రాణాలకు రక్షణగా ఉన్న జవాన్‌లకు ఎంత చేసినా తక్కువే అన్నారు 1948 జనవరి 15న కమాండర్ కరియప్ప బాధ్యతలు స్వీకరించారని వారికి గుర్తుగా ఏటా ఆర్మీ దినోత్సవం నిర్వహిస్తారన్నారు ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ తాండూర్ కార్యదర్శి కాసనగొట్టు మని కృష్ణ, కోశాధికారి రాచకొండ మహేష్, సభ్యులు సామా రమేష్, కాసం భాస్కర్, వూటురి నరేష్, పుల్లూరి సంతోష్, తదితరులు పాల్గొన్నారు.




### తొందరలోనే ప్రెస్ క్లబ్ నూతన

# భవన నిర్మాణం జరగాలి

### - తుల అరుణ్ కుమార్


**బోథ్, జనవరి 15,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండలములోని బోథ్ ప్రెస్ క్లబ్ ఇటీవల నూతన కార్యవర్గం ఎన్నిక కావడం జరిగింది. ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడి గా ఎన్నిక అయిన సూది నరేష్,జనరల్ సెక్రటరీగా రమణ గౌడ్,కోశాధికారి లింగంపల్లి సంతోష్ ,నూతన కార్యవర్గ సభ్యులను తుల సుభాష్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు తుల అరుణ కుమార్ సన్మానించారు. ఈ సందర్భంగా తుల అరుణ్ కుమార్ మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ నూతన భవన నిర్మాణం కోసం చొరువ చుబుతానని మీకు అన్ని విధాల అండగా ఉంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ లోలపు పోశెట్టి, తుల అజయ్, హరిసింగ్ పాల్గొన్నారు.



## బెల్లంపల్లిలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

**బెల్లంపల్లి, జనవరి 15, సూర్య మేజర్ న్యూస్:**



బెల్లంపల్లి పట్టణంలో మంగళవారం సంక్రాంతి పనుల పర్వదిన వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మహిళలు తమ ఇళ్ళ ముందు రంగురంగుల ముగ్గులు వేసి గొబ్బెమ్మలు పెట్టి వాకిళ్లను ముగ్గులతో అలంకరించారు. బెల్లంపల్లి పట్టణంలోని ఏం సి నెంబర్ టూ క్రీడా మైదానం,బాలగంగాధర్ తిలక్ క్రీడా మైదానంలో యువకులు పిల్లలు తేడా లేకుండా గాలిపటాలు ఎగిరే సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకున్నారు. అంతేకాకుండా పట్టణంలోని పలు ఆలయాల్లో మహిళలు పూజలు చేసి సంక్రాంతి ఘనంగా జరుపుకున్నారు.

## కాంగ్రెస్ యూత్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**వాంకిడి జనవరి 15,సూర్య మేజర్ న్యూస్**

వాంకిడి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి మైదానంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ యూత్ ఆధ్వర్యంలో సంక్రాంతి



పండుగను పురస్కరించుకుని ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిసిసి అధ్యక్షుడు విశ్వప్రసాద్, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు పాల్గొని మాట్లాడారు. మహిళల సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను తీసుకువస్తుందని అన్నారు. అనేక ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం ముగ్గల పోటీల్లో గెలుపొందిన సెండె పూజ, సౌమ్య, లావణ్యలకు నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్నులె నారాయణ, మండల యూత్ అధ్యక్షుడు దుర్గం ప్రశాంత్, నాయకులు దీపక్ ముండె, విలాస్ భోౖబగడె, ఉష, జైరాం, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగం సాధించిన కోకస్ మన్నూర్ యువకునికి సన్మానం

**ఇచ్చోడ, జనవరి 15,సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని కోకస్ మన్నూర్ గ్రామనికి చెందిన బొంగురాల



సోమన్న కుమారుడు బొంగురాల శ్రీధర్ ఇటీవల విడుదలైన గ్రూప్ 4 యందు ట్రెజరీ అండ్ అకౌంటెంట్స్ లో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం పొందారు. శ్రీధర్ కు బుద్ధ విహార్ లో గ్రామ సర్పంచ్ అలాగే అంబేద్కర్ సంఘ నాయకులు ప్రెసిడెంట్ గ్రామస్తుల ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది.

# భైంసా ఎస్పి క్యాంప్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే

**భైంసా టౌన్,సూర్య మేజర్ న్యూస్**



జిల్లా ఎస్పి డా.జి.జానకి షర్మిల భైంసాలో ప్రతి బుధవారం ప్రజలకు అందుబాటులో ఉంటాను అని మాట ఇచ్చిన విషయం విదితమే.ఇందులో భాగంగా భైంసా ఎస్పి క్యాంప్ కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు.వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ,సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది.ప్రజలు నిర్భయంగా మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేలా పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్పి తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి బుధవారం భైంసాలో ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు. అనంతరం భైంసా సబ్ డడివిజన్ కోర్టు డ్యూటీ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఇందులో ప్రస్తుతం కోర్టులో పెండింగ్ ఉన్న కేసుల వివరాలు తెలుసుకుని వాటికి పరిష్కార మార్గాలు సూచించారు. ప్రాసిక్యూషన్ అధికారుల సహాయ సహాకరాలు తీసుకుంటూ కచ్చితమైన సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టి దోషులకు శిక్ష పడేలా చూడాలన్నారు.పెండింగ్ కేసులలో తొందరగా ఛార్జ్ షీట్ లను కోర్టు లో జమ చేసి కేసు విచారణ కొనసాగేలా చూడాలన్నారు.ఒక్క దోషి కూడా తప్పించుకోకుండా సాక్షులను ప్రవేశపెట్టాలని అందుకోసం ప్రాసిక్యూషన్ అధికారుల సూచనలు పాటించాలన్నారు.

## పురుగుల మందు తాగి ఒకరు ఆత్మహత్య

**గుడిహత్నూర్: జనవరి 15 మేజర్ సూర్య న్యూస్**

పురుగుల మందు తాగి ఒకరు ఆత్మహత్య చేసుకున్నట్లు గుడిహత్నూర్ ఎస్సై మహేందర్ తెలిపారు. ఆయన తెలిసిన వివరాల ప్రకారం మండలంలోని మచ్చపూర్ గ్రామానికి చెందిన నైతం పాండు(35)కు చింతల బొరికి చెందిన కమల బాయితో 12సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. పాండు మద్యానికి బానిసై ప్రతి రోజు మద్యం తాగి వచ్చేవాడు, తాగిన మైకంలో కుటుంబ సభ్యులను కొట్టేవాడన్నారు. గత వారం రోజుల క్రితం మద్యం తాగి వచ్చి భార్యను కొట్టి తల్లి గారింటికి పంపించాడు. ఈ నెల13వ తేదీన ఇంట్లో ఎదో గుర్తి తెలియని పురుగుల మందు తాగాడు వాంతులు చేసుకోగా పురుగుల మందు తగానని చెప్పాడు ,వెంటనే అంబులెన్స్‌లో చికిత్స నిమిత్తం రిమ్స్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందినట్లు తెలిపారు .మృతుడికి భార్య ,ఇద్దరు కొడుకులు ఉన్నారని, మృతుడి సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన బలరాం జాదవ్

**సిరికొండ ,జనవరి 14,సూర్య మేజర్ న్యూస్**


మండలం సోన్ పల్లి గ్రామంలో పంచముఖి తుకారాం స్మారక క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై టోర్నమెంటు ను ప్రారంభించిన రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్. బలరాం మాట్లాడుతూ గ్రామంలో 25 సంవత్సరాల క్రితం గ్రామ అభివృద్ధి కోసం ప్రాణాలు అర్పించిన ఐదుగురు గ్రామ పెద్దలను స్మరిస్తూ వాళ్ల గుర్తుగా ఈ టోర్నమెంట్ నిర్వహించినందుకు యువకులను అభినందిస్తూ, క్రీడలు స్ఫూర్తిదాయకంగా ఆడాలని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రఘురాం , మాజీ సర్పంచ్ సూర్యకాంత్ ,భాజపా మండల అధ్యక్షులు అమోల్ మరియు గ్రామపెద్దలు క్రీడాకారులు పాల్గొన్నారు.



## కడ్తాల్ అయ్యప్ప ఆలయంలో వైభవంగా సంక్రాంతి వేడుకలు

**సోన్, జనవరి 15 సూర్య మేజర్ న్యూస్:**

సోన్ మండలం కడ్తాల్ గ్రామంలోని శ్రీ ధర్మశాస్త్ర ఆలయం అయ్యప్ప నామస్మరణ సంకీర్తనలు, శరణుఘోషతో పులకరించింది. ఆలయంలో సంక్రాంతి వేడుకలను మంగళవారం వైభవంగా



నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవ అనంతరం అలంకార ప్రియుడైన స్వామికి విశేషపూజలు చేశారు. రంగురంగులపూలతో అలంకరించారు. స్వామివారి ఉత్సవ విగ్రహం, ఆభరణాలను ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిలో గ్రామ పురవీధులగుండా భాజాభజంత్రీల నడుమ ఊరేగించారు. అనంతరం ఆభరణాలను స్వామివారికి అలంకరించారు. ఉమ్మడి జిల్లాలోనే మొదటి అయ్యప్ప ఆలయం కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై మణికంఠున్ని దర్శించుకున్నారు. తదనానంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ గురుస్వామి నర్సారెడ్డి ఆధ్వర్యంలో శ్రీ ధర్మశాస్త్ర ట్రస్టు సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

## పి ఆర్ టీ యూ క్యాలెండర్ , డైరీ ఆవిష్కరించిన డీసీసీ అధ్యక్షులు

**నిర్మల్ జనవరి 14, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా పి ఆర్ టీ యు ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ మరియు డైరీ ని మంగళవారం జిల్లా కేంద్రంలోని భాగ్యనగర్ లో గల డీసీసీ క్యాంపు కార్యాలయంలో డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా పీఆర్టీయూ సంఘం సభ్యులకు నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపాలని ,పెండింగ్ బిల్లుల సమస్యను పరిష్కరించేందుకు సహకరించాలని కోరారు.ఇందుకు డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు సానుకూలంగా స్పందించి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఇందులో నిర్మల్ జిల్లా అధ్యక్షులు శ్రీ తోట నరేంద్ర బాబు పి ఆర్ టీ యూ సీనియర్ నాయకులు కొబ్బాయి శంకర్ ,బి.గజ్జారాం,కుంటసాయికుమార్ ,సగ్గం స్వామి ,చింత మోహన్ ,పెంటు సాయి ప్రసాద్ ,రాజన్న ,కృష్ణ కిషోర్, పరమేశ్వర్ ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల

**నిర్మల్ జనవరి 14, సూర్య మేజర్ న్యూస్**



సంక్రాంతి అనేది రైతుల పండుగ. పాడిపంటలు ఇంటికొచ్చిన వేళ పల్లెలన్నీ బంధుమిత్రులు,కుటుంబసభ్యులతో కొత్త శోభను సంతరించుకున్నాయి. ఇంటి ముంగిట కళకళలాడే రంగవల్లులు.. బసవన్నల ఆటపాటలు,మీకు సంతోషాన్ని పంచాలి,తెలుగుదనాన్ని లోకమంతా చాటుతూ మన సంప్రదాయాన్ని విశ్వమంతా తెలుపుతూ సంబరాల సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకోవాలని కోరుకుంటూ అందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.